సహజయోగిగా అవ్వండి. అందరు సహజయోగిగా అయ్యారు కదా! విస్తారంలోకి వెళ్తున్నారు అందువలన కష్టంలోకి వెళ్ళిపోతున్నారు. ఎందుకంటే విస్తారంలోకి వెళ్ళటం ద్వారా చాలా ప్రశ్నార్ధకాలుపెట్టాలి. ప్రశ్నార్ధకం ఎలా అయితే వంకరగా ఉంటుందో అలాగే ఏమిటి? ఏమిటి? ..... అనే వంకర మార్గంలోకి వెళ్ళిపోతున్నారు. **బిందువు అయ్యి విస్తారంలోకి వెళ్ళండి అప్పుడు సారం లభిస్తుంది. బిందువుని మర్చిపోయి విస్తారంలోకి వెళ్ళిపోతున్నారు అందువలన అడవిలోకి వెళ్ళిపోతున్నారు. అక్కడ సారం ఏమి ఉండదు. బిందురూపంలో స్థితులై ఉండేవారు సారయుక్తంగా, యోగయుక్తంగా, యుక్తీ యుక్త స్వరూపాన్ని అనుభవం చేసుకుంటారు.** వారి యొక్క స్మృతి, మాట, కర్మ సదా సమర్ధంగా ఉంటాయి. **బిందువు అవ్వకుండా విస్తారంలోకి వెళ్ళేవారు సదా ఎందుకు? ఏమిటి? అనే వ్యర్ధమాల మరియు కర్మలో సమయాన్ని, శక్తులను కూడా వ్యర్ధంగా పోగొట్టుకుంటారు. ఎందుకంటే అడవి నుండి బయటపడాలి కదా! కనుక సదా ఏమి స్మృతి ఉంచుకుంటారు? ఒకే విషయం - బిందువు. బిందువుని స్మృతి ఉంచుకోవాలి. సహజమే కదా?** భాష తెలిసినా, తెలియకపోయినా కానీ అన్ని భాషలలో బిందువు ఒకటే కదా! మిగతా మాటలు తెలుసుకోలేకపోయినా బిందువు అనే మాటను తెలుసుకోగలరు కదా! అయితే ఏమి చేయాలో అర్ధమైందా? బిందువు యొక్క మాటే అద్భుతం. బిందువుగా అయ్యి ఆజ్ఞ ఇస్తే అన్నీ తయారైపోతాయి. సంకల్పం అనే చప్పట్లు మ్రోగించగానే అన్నీ తయారైపోతాయి. బిందురూప స్థితి యొక్క చప్పట్లు ప్రకృతి కూడా వింటుంది, సర్వకర్మేంద్రియాలు కూడా వింటాయి మరియు సర్వ సహయోగులు కూడా వింటారు. బిందువుగా అయ్యి చప్పట్లు మ్రోగించడం (ఆజ్ఞ ఇవ్వటం) వస్తుందా? మంచిది.

సదా అనాది, అవినాశి స్వరూపంలో స్థితులయ్యేవారికి, బిందువు యొక్క గొప్పతనాన్ని తెలుసుకుని సదా మహాన్‌గా ఉండేవారికి, బిందు స్వరూపంగా అయ్యి సర్వఖజానాల యొక్క సారం పొందే సారయుక్త, యోగయుక్త, జీవన్ముక్తి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## పరిశీలనాశక్తి మరియు నిర్ణయశక్తికి ఆధారం - శాంతిశక్తి.... 13-11-81

శాంతి సాగరుడైన బాప్‌దాదా తన యొక్క శాంతమూర్తి పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు నిర్వాణస్థితి అంటే వాణీకి అతీతమైన శాంతి స్వరూపస్థితిని అనుభవం చేయిస్తున్నారు. ఆత్మలైన మీ యొక్క స్వధర్మం మరియు సుకర్మ, స్వస్వరూపం, స్వదేశమే శాంతి. సంగమయుగం యొక్క విశేషశక్తి కూడా శాంతి శక్తియే. సంగమయుగి ఆత్మలైన మీ యొక్క లక్ష్యం కూడా ఇదే, ఇప్పుడు స్వీట్ సైలెన్స్ హోమ్‌కి (మధురమైన శాంతిధామం) వెళ్ళాలి. ఇవే అనాది లక్షణాలు - శాంతి స్వరూపంగా ఉండాలి, అందరికీ శాంతి ఇవ్వాలి. విశ్వంలో ఈ శక్తి యొక్క అవసరమే ఉంది. సర్వసమస్యల యొక్క పరిష్కారం ఈ శాంతిశక్తి ద్వారానే జరుగుతుంది. ఎందువలన? సైలెన్స్ అంటే శాంతి స్వరూప ఆత్మ ఏకాంతవాసీగా ఉన్న కారణంగా ఏకాగ్రంగా ఉంటుంది మరియు ఏకాగ్రత కారణంగా విశేషంగా రెండు శక్తులు లభిస్తాయి. ఒకటి - పరిశీలనాశక్తి, రెండు - నిర్ణయశక్తి. వ్యవహారంలో అయినా, పరమార్ధంలో అయినా సమస్యలను

Created by Universal Document Converter

తొలగించుకునే సహజసాధనం - ఈ రెండు శక్తులు. పరమార్ధ మార్గంలో విఘ్నవినాశకులుగా అయ్యేటందుకు సాధనం - మాయని పరిశీలించటం. పరిశీలించిన తర్వాత నిర్ణయం చేయాలి. పరిశీలనా శక్తి లేని కారణంగానే మాయ యొక్క రకరకాల రూపాలను దూరం నుండే పారద్రోలలేకపోతున్నారు. పరమార్ధులైన పిల్లల ఎదురుగా మాయ కూడా రాయల్‌రూపంలో ఈశ్వరీయరూపాన్ని రచించి వస్తుంది. దీనిని పరిశీలించడానికి ఏకాగ్రతాశక్తి కావాలి మరియు ఏకాగ్రతాశక్తి శాంతిశక్తి ద్వారానే లభిస్తుంది.

వర్తమాన సమయంలో బ్రాహ్మణ ఆత్మలలో పరివర్తన యొక్క వేగం తక్కువగా ఉంది. ఎందుకంటే మాయ యొక్క రాయల్ ఈశ్వరీయ రోల్డ్‌గోల్డ్‌ను (నకిలీ బంగారాన్ని) రియల్‌గోల్డ్‌గా (సత్యమైన బంగారంగా) భావిస్తున్నారు. దీని కారణంగా వర్తమానాన్ని పరిశీలించని కారణంగా ఏమి మాట్లాడుతున్నారు! నేను ఏది చేసానో లేక చెప్పానో - అది సరిగానే చెప్పాను. నేను దేనిలో తప్పుగా ఉన్నాను! ఇలాగే నడవలసి ఉంటుంది! ఇలా **అసత్యం అయినా కానీ అసత్యంగా భావించరు. దీనికి కారణం ఏమిటి? పరిశీలనాశక్తి లోపంగా ఉంది.** మాయ యొక్క రాయల్ రూపాన్ని సత్యంగా భావిస్తున్నారు. పరిశీలనాశక్తి లేని కారణంగా యదార్ధ నిర్ణయం కూడా చేయలేకపోతున్నారు. స్వ పరివర్తన చేసుకోవాలా లేదా ఇతరులు పరివర్తన అవ్వాలా అనేది పరిశీలన చేయలేకపోతున్నారు. అందువలనే పరివర్తన యొక్క వేగం తీవ్రంగా ఉండాలి. సమయం చాలా తీవ్రంగా ముందుకు వెళ్ళిపోతుంది. కానీ సమయ ప్రమాణంగా పరివర్తన అవ్వటం మరియు స్వయం యొక్క శ్రేష్ట సంకల్పంతో పరివర్తన అవ్వటం - వీటిలో ప్రాప్తి యొక్క అనుభూతిలో రాత్రి - పగలుకి ఉన్న తేడా ఉంది. ఈరోజుల్లో కార్లలో తిరుగుతారు కదా! ఒకటి సెల్ఫ్ స్టార్ట్ అవ్వటం, రెండు నెట్టటం ద్వారా స్టార్ట్ అవ్వటం. రెండింటిలో తేడా ఉంది కదా! అదేవిధంగా **సమయం నెట్టడం ద్వారా పరివర్తన అవ్వటం అంటే పురుషార్ధం అనే కారు నెట్టడం ద్వారా నడుస్తుంది. అంటే అది కారులో వెళ్ళటం కాదు, వెళ్ళటానికి కారుని నెట్టవలసి వచ్చింది.**

**సమయం ఆధారంగా పరివర్తన అవ్వటం అంటే కేవలం కొద్ది మొత్తమే ప్రాప్తి పొందటం.** ఉదాహరణకి ఒకరు మొత్తానికి యజమాని. రెండవరకం వారు కొద్దిగా షేర్స్ పంచుకుంటారు. అధికారి, యజమాని ఎక్కడ? మరియు భాగం పంచుకునేవారు ఎక్కడ? తేడా ఉంది కదా! దీనికి కారణం ఏమిటి? శాంతిశక్తి యొక్క అనుభూతి లేదు. శాంతిశక్తి యొక్క అనుభూతి ద్వారా పరిశీలనాశక్తి మరియు నిర్ణయశక్తి లభిస్తుంది దాని వలన పరివర్తన కూడా తీవ్రంగా జరుగుతుంది. కనుక శాంతిశక్తి ఎంత ఉన్నతమైనదో అర్ధమైందా? శాంతిశక్తి క్రోధాగ్నిని శీతలం చేస్తుంది. శాంతిశక్తి వ్యర్ధసంకల్పాల యొక్క అలజడిని సమాప్తి చేస్తుంది. శాంతిశక్తియే ఎటువంటి పాత సంస్కారాలనైనా సమాప్తి చేస్తుంది. శాంతిశక్తి అనేకరకాలైన మానసిక రోగాలను సహజంగా సమాప్తి చేస్తుంది. శాంతిశక్తి శాంతిసాగరుడైన బాబాతో అనేక ఆత్మలను కలుపుతుంది. శాంతిశక్తి అనేక జన్మల నుండి భ్రమిస్తున్న ఆత్మలకు గమ్యం యొక్క అనుభూతి చేయిస్తుంది. మహాన్ ఆత్మ, ధర్మాత్మ అందరినీ తయారుచేస్తుంది. శాంతిశక్తి ఒక్క సెకనులో మూడులోకాలను విహరింజేస్తుంది. కనుక శాంతిశక్తి ఎంత గొప్పదో అర్ధమైందా? శాంతిశక్తి ద్వారా తక్కువ శ్రమ, తక్కువ ఖర్చు ఎక్కువ ఫలితం వస్తుంది. శాంతిశక్తి ద్వారా సమయం యొక్క ఖజానా కూడా పొదుపు అవుతుంది. అంటే తక్కువ సమయంలో ఎక్కువ సఫలతను పొందవచ్చు. శాంతిశక్తి


Created by Universal Document Converter

హా–హా కారాలను జై – జై కారాలుగా చేస్తుంది. శాంతిశక్తి సదా మీ మెడలో సఫలతా వరమాలలను వేస్తుంది. జై– జై కారాలు కూడా వచ్చాయి, మాలలు కూడా పడ్డాయి ఇక ఏమి మిగిలి ఉంది? అన్నీ అయిపోయాయి కదా! కనుక మీరు ఎంత ఉన్నతమైనవారో విన్నారు కదా? ఈ ఉన్నతమైన శక్తిని తక్కువగా కార్యంలో ఉపయోగిస్తున్నారు.

వాచా ద్వారా బాణం వేయడం వచ్చింది, ఇప్పుడు శాంతి యొక్క బాణం వేయండి. దీని ద్వారా ఇసుక భూమిలో కూడా పచ్చదనం తీసుకురాగలరు. ఎంత కఠినపర్వతం అయినా నీటిని పుట్టించవచ్చు. వర్తమాన సమయంలో శాంతిశక్తిని ప్రత్యక్షంలోకి తీసుకురండి. మధువనభూమి కూడా ఎందుకు ఆకర్షిస్తుంది? శాంతి యొక్క అనుభూతి అవుతుంది అందువలనే కదా! అదేవిధంగా **నలువైపుల సేవాకేంద్రాలను మరియు కుటుంబ స్థానాలను శాంతికుండంగా తయారు చేసుకోండి. అప్పుడు నలువైపుల యొక్క శాంతి కిరణాలు విశ్వంలోని ఆత్మలను శాంతి యొక్క అనుభూతి వైపుకి ఆకర్షితం చేస్తాయి.** అయస్కాంతంగా అవుతాయి. **ఈ విధమైన సమయం కూడా రానున్నది – మీ యొక్క అన్ని స్థానాలు శాంతిని ప్రాప్తింపజేసే స్థానాలుగా అయిపోతాయి, మీరు వెళ్ళవలసిన అవసరం ఉండదు, వారికి వారే మీ దగ్గరికి వస్తారు. కానీ ఎప్పుడైతే అందరిలో సంకల్పం, మాట, కర్మలో శాంతి యొక్క మహాన్ శక్తి నిరంతరం ఉంటుందో అప్పుడే అందరు ఆకర్షితం అయ్యి వస్తారు. అప్పుడే మాస్టర్ శాంతిదేవ్‌గా అవుతారు.** కనుక ఇప్పుడు ఏమి చేయాలో అర్థమైందా? మంచిది.

సదా స్వస్వరూపం, స్వధర్మం, స్వదేశం యొక్క స్మృతి స్వరూపంగా, శాంతి మూర్తిగా అయ్యి సదా శాంతి శక్తి ద్వారా సర్వులను శాంతిస్వరూపంగా చేసేవారికి, శాంతిసాగరుని యొక్క శాంతి అలలలో తేలియాడుతూ అనేకులకు ధర్మాత్మ, మహాన్ ఆత్మగా అయ్యేవారికి, ఇటువంటి శాంతిస్వరూప శ్రేష్ఠ పుణ్యాత్మగా అయ్యే వారికి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## విజయీమాలలో నెంబర్ రావడానికి ఆధారం ..... 16-11-81

అవ్యక్త బాప్‌దాదా తన యొక్క విజయీరత్నాలైన పిల్లలతో మాట్లాడుతున్నారు:–

ఈరోజు బాప్‌దాదా తన గారాభమైన శ్రేష్ఠ ఆత్మలను తిరిగి మరలా కలుసుకునేటందుకు వచ్చారు. ఇదే సమయంలో, ఇదే రూపంలో ఎన్నిసార్లు బాబాని కలుసుకున్నారు – స్మృతి వస్తుందా? అనేక సార్లు బాబాని కలుసుకున్న స్పష్టమైన స్మృతి అనుభవంలోకి వస్తుందా? జ్ఞానం ఆధారంగా లేదా సృష్టి చక్రం యొక్క లెక్కతో అర్థం చేసుకుంటున్నారా లేక అనుభవం చేసుకుంటున్నారా? ఎంత స్పష్టంగా అనుభవం చేసుకుంటారో అంత శ్రేష్ఠ ఆత్మగా అవుతారు. వర్తమానంలో సర్వ ప్రాప్తులతో మరియు భవిష్యత్తులో శ్రేష్ఠ ప్రాప్తికి అధికారి ఆత్మగా ఉంటారు. ఈ అనుభవం ఆధారంగా మీకు మీరు తెలుసుకోవచ్చు – ఆత్మనైన నాకు విజయీమాలలో ఏ నెంబర్ ఉంది? వర్తమాన సమయంలో బాప్‌దాదా కూడా పిల్లల యొక్క పురుషార్థం మరియు ప్రాప్తిననుసరించి నెంబరువారీగా స్మృతి చేస్తున్నారు అంటే స్మరణ చేస్తున్నారు. వర్తమానంలో – స్మృతి లేదా స్మరణ యొక్క మాల మరియు స్మృతిచిహ్నంలో – విజయీమాల అంటే వైజయంతీ మాల. ఈ రెండు మాలలలో మీ నెంబరు


Created by Universal Document Converter